## సల్మాన్ ఖాన్ సికిందర్ సెట్స్‌లో సత్యరాజ్..

# ట్రెండింగ్‌లో స్టిల్స్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ‘సికందర్’ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ డైరెక్ట్ చేస్తున్నాడు. నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా తెరకెక్కిస్తున్న ఈ మూవీని 2025 ఈద్ కానుకగా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.సికిందర్ సెట్స్‌లో నుంచి గరం గరం ఫొటోలు.. నా ఫేవరేట్ యాక్టర్ సత్యరాజ్.. మా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరి యన్స్‌ను సృష్టిస్తుండటం సంతోషంగా ఉంది. మరో మిత్రుడు ప్రతీక్ బబ్బర్ (నటుడు)కు అభినందనలు.. అంటూ లొకేషన్ ఫొటోలను షేర్ చేశాడు సాజిద్ నడియాద్వాలా. ఇప్పుడీ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సికిందర్‌లో సత్యరాజ్ విలన్‌గా నటించనున్నారని తెలిసిందే.ఇటీవలే ముంబైలోని మెహబూబ్ స్టూడియోస్‌లో ముహూర్తపు షాట్‌తో షూటింగ్ షురూ అవగా.. షూట్ స్టిల్స్‌నెట్టింట వైరల్ అవుతోంది. మొదటి షెడ్యూల్‌లో భాగంగా సల్మాన్ ఖాన్ అండ్ టీంపై ఏరియల్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఫస్ట్ షెడ్యూల్‌లో సముద్ర మట్టానికి 33 వేల అడుగుల ఎత్తులో ఎయిర్‌క్రాఫ్ట్‌లో సల్మాన్ ఖాన్‌పై వచ్చే సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు ఇప్పటికే బీటౌన్‌లో ఓ న్యూస్ రౌండప్ చేస్తోంది.



## పిల్లలు అంటే భయపడుతున్న సుహాస్..

### ఇంట్రెస్టింగ్‌గా ‘జనక అయితే గనక’ టీజర్




టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం ‘జనక అయితే గనక’ ఈ సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు.ఇటీవల ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు.

ఆ ఒక్క డెసిషన్ నా లైఫ్‌ను మార్చేసింది. అంటూ టీజర్ మొదలైంది. నేను ఒకవేళ తండ్రిని అయితే నా వైఫ్‌ను సిటీలో ఉన్న బెస్ట్ ఆస్పత్రిలో చూపించాలి. నా పిల్లలను బెస్ట్ స్కూల్‌లో చదివించాలి, బెస్ట్ కాలేజిలో చదివించాలి. వాళ్లకి బెస్ట్ లైఫ్ ఇవ్వాలి. బెస్ట్ ఇవ్వలేనప్పుడు పిల్లలను కనకుడదు అంటూ టీజర్ సాగింది. ఇక టీజర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమా విడుదల తేదీని త్వరలోనే ప్రకటించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సుహాస్‌తో పాటు, సంగీత్, వేన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ‘రాజా సాబ్’ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్న ప్రభాస్.. ఎప్పుడంటే.?

టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరో ఎవరంటే వెంటనే గుర్తొచ్చేది పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. గతేడాది సలార్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్న ఇతడు.. లేటెస్ట్‌గా కల్కి 2898 ఏడీతో మరో బ్లాక్ బస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ప్రస్తుతం ఈ రెండు సినిమాలకు సీక్వెల్స్ రానున్నాయి. అయితే సినిమాలతో పాటు ప్రభాస్ మరో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న తాజా చిత్రం రాజా సాబ్(). ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్ట్ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీలో ప్రభాస్ లేని కీలక సన్నివేశాలను చిత్రబృందం ప్రస్తుతం తెరకెక్కిస్తుంది. అయితే కల్కి మూవీ విడుదల అయ్యి ప్రభాస్ ఫ్రీ అవ్వడంతో రాజా సాబ్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్లు తెలుస్తుంది.జులై చివరి వారంలో ప్రభాస్ రాజా సాబ్ సెట్స్‌లో అడుగుపెట్టనున్నారని టాక్. ఇక ఈ షెడ్యూల్?లో ప్రభాస్?పై ముఖ్యమైన సీన్స్ షూట్ చేయనున్నట్లు తెలుస్తుంది. మొదట ఈ సినిమాను తెలుగులో మాత్రమే విడుదల చేయాలనుకున్నారు మేకర్స్. కానీ ప్రభాస్ పాన్ వరల్డ్ లెవల్లో ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ సినిమా టైటిల్‌ను ఛేంజ్ చేశారు. మొదట ‘రాజా డీలక్స్’ అని ఉన్న ఈ టైటిల్‌ను రాజా సాబ్ అని మార్చారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## ఇంతకీ నాని ఎటు వెళ్తున్నాడో..

### సరిపోదా శనివారం సెకండ్ లుక్



వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో న్యాచురల్ స్టార్ నాని నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ ‘సరిపోదా శనివారం’ నాని 31గా వస్తోన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ షేర్ చేసిన ఫస్ట్ లుక్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్ రిలీజ్ చేశారని తెలిసిందే. తాజాగా సెకండ్ లుక్‌ను విడుదల చేశారు.నాని హ్యాండ్ బ్యాగ్ వేసుకొని సరదాగా చిల్ అవుట్ మూడ్‌లో బైకుపై వెళ్తున్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ నాని మరి ఎటు వెళ్తున్నాడబ్బా అంటూ తెగ చర్చించుకుంటున్నారు మూవీ లవర్స్. దీనిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. ఈ చిత్రంలో ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.ఈ మూవీలో ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు.యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోంది. సరిపోదా శనివారం పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుండగా.. ఇతర భాషల్లో టైటిల్‌తో రిలీజ్ అవుతుంది.ఈ మూవీ నుంచి తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఇప్పటికే గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆమె దర్శన్ భార్య కాదు..

### పవిత్రాగౌడపై నటుడు దర్శన్ భార్య విజయలక్ష్మి



రేణుకాస్వామి హత్యకేసులో పాపులర్ కన్నడ స్టార్ యాక్టర్ దర్శన్ (తోపాటు నటి పవిత్రగౌడను పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసిందే. రేణుకాస్వామి హత్య కేసులో మొత్తం 17 మంది నిందితులుండగా.. కొందరిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే కేసు విచారణలో పవిత్ర, దర్శన్‌ను దంపతులుగా పేర్కొనడంపై దర్శన్ భార్య విజయలక్ష్మి అభ్యంతరం తెలిపింది.ఈ మేరకు తాజాగా బెంగళూరు పోలీస్ కమిషనర్‌కు విజయలక్ష్మి లేఖ రాసింది. పవిత్రాగౌడను నా భర్త పెళ్లి చేసుకోలేదు. విచారణలో పోలీసులు దంపతులుగా పేర్కొన్నారు. కర్నాటక హోంమంత్రి కూడా ఇదే మాట అన్నారని లేఖలో పేర్కొన్నది. హోంమంత్రి ఓ నేషనల్ మీడియాతో మాట్లాడుతూ.. నటుడి దంపతులు అరెస్టయ్యారని చెప్పారని విజయలక్ష్మి గుర్తు చేసింది. ఆమె దర్శన్ భార్య కాదు.. కేవలం నా భర్తకు స్నేహితురాలు మాత్రమే.దర్శన్‌కు చట్టపరమైన జీవిత భాగస్వామిని నేను మాత్రమే. మా పెండ్లి 2003లో జరిగింది. పోలీస్ రికార్డుల్లో పవిత్ర గౌడను సతీమణిగా పేర్కొనవద్దు. ఇది భవిష్యత్‌లో నాకు, నా కుమారుడికి సమస్యలు తెచ్చిపెడుతుంది. పవిత్రకు సంజయ్‌సింగ్‌తో పెండ్లి కాగా.. వారికి ఓ కూతురు కూడా ఉంది. దయచేసి ఈ వాస్తవాలను రికార్డుల్లో స్పష్టంగా రాయండి.. అని సీపీకి రాసిన లేఖలో కోరింది విజయ లక్ష్మి. ఇక ఈ కేసులో దర్శన్‌పై నెట్టింట ట్రోల్స్ వెల్లువెత్తగా.. మరోవైపు త్వరలోనే వాస్తవాలు బయటకు వస్తాయని దర్శన్ నిజాయితీగా బయటకు వస్తాడని పలువురు సెలబ్రిటీలు మద్దతుగా నిలిచారు.





## కీరవాణితో పాత రోజులను గుర్తు చేసుకున్న మెగాస్టార్ చిరంజీవి..



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు విన్నర్ కీరవాణి పుట్టినరోజు నేడు. సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ విశ్వంభర సెట్స్ నుంచి స్పెషల్ వీడియో విడుదల చేశాడు. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం ‘విశ్వంభర అనే సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార’ ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. రీసెంట్‌గా డబ్బింగ్ పనులు కూడా మొదలుపెట్టింది. అయితే నేడు కీరవాణి పుట్టినరోజు సందర్భంగా చిరు ఒక స్పెషల్ వీడియో విడుదల చేశాడు. ఈ వీడియోతో తనకు పాత రోజులు గుర్తొచ్చాయంటూ తెలిపాడు.గతంలో సినిమాలకు పాటలు కంపోజ్ చేయాలంటే సంగీత దర్శకుడి ఆధ్వర్యంలో మూవీ టీమ్ అంతా కుర్చోని చర్చించుకుని ఫైనల్ చేసేవారు. కానీ ఇప్పుడు రోజులు మారిపోయాయి. అయితే విశ్వంభర సినిమాతో మళ్లీ ఆరోజులు గుర్తొచ్చాయి. మా ఇంట్లో సంగీత దర్శకుడు కీరవాణి తన టీమ్?తో కలిసి విశ్వంభర మ్యూజిక్ సెట్టింగ్స్ పెట్టారు. ఆపద్బాంధవుడు సినిమా సమయంలో కూడా ఇలానే మేము సిట్టింగ్ వేసి చర్చించుకునే వాళ్లం.. ఇదంతా కీరవాణి వలనే అయ్యింది. ఈ రోజే జన్మించిన మా ‘ఆస్కారుడు’ ఎం.ఎం. కీరవాణికి నా హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు అంటూ చిరంజీవి చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.ఈ సినిమాలో ప్రతినాయకుడిగా బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ నటించబోతున్నాడు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ఆర్‌ఆర్‌ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్ గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2025 జనవరి 10న విడుదల కానుంది.

## ‘సప్త సాగరాలు దాటి’ దర్శకుడితో శివరాజ్ కుమార్ కొత్త సినిమా.. టైటిల్ ఎంటో తెలుసా.?

కన్నడ దర్శకుడు హేమంత్ రావు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గతేడాది సప్త సాగరాలు దాటి సైడ్-ఏ సప్త సాగరాలు దాటి సైడ్-బీ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాలను అందుకున్నాడు. అయితే హేమంత్ డైరెక్షన్ గురించి చెప్పనవసరం లేదు. ఒకసారి లవ్ స్టోరీ తీస్తున్నాడు అనేలోపు మరోసారి థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తాడు. ఇక ఆయన దర్శకత్వంలో వచ్చిన గోధి బన్న సాధారణ మైకట్టుకవలుదారి (తెలుగులో కపటధారి), భీమ సేన నల మహారాజు వంటి చిత్రాలు కన్నడలో బ్లాక్ బస్టర్లు అందుకున్నాయి. అయితే సప్త సాగరాలు దాటి తర్వాత హేమంత్ ఎటువంటి ప్రాజెక్ట్ ప్రకటించలేదు. అయితే తాను ఎప్పుడు కొత్త మూవీ అనౌన్స్ చేస్తాడా అని ప్రేక్షకులందరూ ఎదురుచూస్తుండగా.. సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు.తన నెక్ట్స్ ప్రాజెక్ట్ ఇదే అంటూ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశాడు. హేమంత్ డైరెక్షన్‌లో వస్తున్న తాజా చిత్రం భైరవనకొనే పాటా కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటించబోతున్నాడు. ఈ సినిమాను వైశాక్ జే ఫిలి బ్యానర్‌పై వైశాక్ జే గౌడ నిర్మిస్తున్నారు. తాజాగా మూవీ నుంచి టైటిల్ పోస్టర్‌ను దర్శకుడు విడుదల చేశాడు.



Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com